


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891 - 2844000

అక్టోబర్ 9 - 15, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 34 | పేజీలు : 8

## విశాఖ రాజధాని కోసం

పరిపాలనా రాజధానిగా విశాఖ ఉండాలి

ఎడతెరిపి లేని వర్షంలోనూ విద్యార్థుల ఘర్జన

వివిధ కాలేజిల నుండి 25వేలమంది విద్యార్థులు హాజరు

# విద్యార్థి ఘర్జన




వికేంద్రీకరణకు మద్దతుగా అక్టోబర్ 15న విశాఖలో చేపట్టిన ఘర్జనకు 25 వేల మంది విద్యార్థులు తరలి వచ్చారు. వియ్ డిమాండ్ వైజాగ్ ఏజ్ ఏ ఎగ్జిక్యూటివ్ కేపిటల్ అంటూ ప్లకార్డులతో దారి పొడవునా ర్యాలీ నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి ఆంధ్రా యూనివర్సిటీ సిరిపురం నుండి కొటక్ స్కూల్ వరకూ మానవహారం నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఒక పక్క కుండపోత వర్షం కూరుస్తున్నా లెక్క చేయకుండా విశాఖను ఎగ్జిక్యూటివ్ రాజధాని చేయాలని కోరుతూ ర్యాలీ చేపట్టారు. ఉత్తరాంధ్ర మూడు జిల్లాల నుండి ఎఫిలియేషన్ కళాశాల విద్యార్థులు, ఏయూ క్యాంపస్ విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల నినాధానికి తామంతా మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు.

అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి వారికి తామంతా మద్దతు ప్రకటించేందుకు తరలి వచ్చామన్నారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఆచార్యులు, నాన్‌టీచింగ్ ఉద్యోగులు, సంఘీభావం తెలిపారు.

- ఏయూ న్యూస్

# ప్రతి విద్యార్థి విధిగా 6 నెలలు ఇంటర్న్‌షిప్ చేయాలి

ఏయూ అనుబంధ కళాశాలు ఏయూతో ఎంఓయూ చేసుకోవాలి

టెక్ హబ్ ఎకో సిస్టమ్, ఇంక్యుబేషన్ సెంటర్ ను సందర్శించండి

అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ సమావేశంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో అక్టోబర్ 13న ఏయూ సెనేట్ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగంగా ప్రతి విద్యార్థి ఆరు నెలలు ఇంటర్న్‌షిప్ కోర్సు ఖచ్చితంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దీనికి అనుబంధ కళాశాలలు పూర్తి బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి 20మంది విద్యార్థులకు ఒక సెంటర్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఇంటర్న్ షిప్‌నకు వారి పేర్లను నమోదు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తమమైన విద్య అందించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు. గ్లోబల్‌గా ఇంటర్న్‌షిప్ ఎంబెడెడ్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం ఉందని, దాని గురించిన వివరాలు తెలియజేశారు. ఇప్పటికే యూనివర్సిటీలో టెక్‌హబ్, ఎకో సిస్టమ్, ఇంక్యుబేషన్ సెంటర్ వంటివి నెలకొల్పినట్లు తెలియజేశారు. అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ వాటిని సందర్శించి,

తరువాయి 5 లో



# ఏయూలో ఆర్‌ఐఎన్‌ఎల్ చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు

ఏయూ ఆర్‌ఐఎన్‌ఎల్ మెడికల్ జెనిటిక్స్ సెంటర్‌కు బయో ఆర్గాన్‌గా పేరు ప్రతిపాదన

ఏయూకు అధికారిక ఉత్తర్వులను అందజేసిన ఆర్‌ఐఎన్‌ఎల్ సీఎండీ అతుల్ భట్




**ఏయూ న్యూస్,అక్టోబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చెయిర్ ప్రొఫెసర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్(ఆర్ఐఎన్ఎల్) సిఎండి అతుల్ భట్ ప్రకటించారు. సోమవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ ఇది కేవలం ఆరభం మాత్రమేనని, ఏయూతో తమ అనుబంధం, ప్రయాణం దీర్ఘకాలం కొనసాగుతుందన&ఆనరు. స్టార్ట్ ఫ్యాక్టరీ, డిజిటలైజేషన్ దిశగా యువతను తీర్చిదిద్దాలని సూచించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ఐఎన్ఎల్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న సెంటర్ ఫర్ మెడికల్ జెనిటిక్స్‌కు 'బయో ఆర్గాన్'గా పేరు ప్రతిపాదించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా వివరించారు. ఏయూ పూర్వవిద్యార్థులెందరో తమ సంస్థలో ఉన్నత స్థాయాలలో సమర్ధవంతంగా సేవలు

తరువాయి 5 లో




# పరిశోధనకు మార్గదర్శి వర్శిటియే కారణం

**ఎమిరిటస్ ప్రొఫెసర్ జి. పాండురంగయ్య, ఎంటెక్, (ఐఐటీకె) పిహెచ్‌డి(మొనాస్), సింగపూర్ నేషనల్ యూనివర్సిటీ(ఎన్‌యుఎస్)**



ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంతో మంది మేధావులను సమాజానికి పరిచయం చేసింది. వారు ఉన్నత ఉద్యోగాల్లోనూ, రాజకీయ ప్రముఖులు గాను, సామాజిక సేవకులుగాను పేరు ప్రఖ్యాతు లు తెచ్చుకున్నారు. అటువంటి వారిని ఏయూ లుక్స్ వారం వారం పూర్వ విద్యార్థితో ఒక మాట శీర్షికన ఏయూ లుక్స్ పరియం చేస్తుంది. ఈ వారం ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ కెమిస్ట్రీలో బీటెక్ (1968–73)పూర్తి చేసిన ఆచార్య జి పాండురంగయ్య గురించి ఈ వారం...

బాల్యం, విద్యాభ్యాసం : కృష్ణాజిల్లా మచిలిపట్నం చిలకలపూడి గ్రామంలో ఆచార్య జి. పాండురంగయ్య జన్మించారు. ప్రాథమిక విద్య ఇక్కడే జరిగింది. అనంతరం అదిలాబాద్‌లో 9వ తరగతి వరకూ చదివారు. ఎస్ఎస్ఎల్‌సి, పియుసిలు అమలాపురంలో చదివారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 1968–73 బీటెక్ కెమికల్ ఇంజనీరింగ్ చేశారు. ఈ సమయంలో నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ పొందారు. ఎంటెక్ ఐఐటీ కాన్‌పూర్ లో పూర్తి చేశారు. బీటెక్‌లో డిస్టెంక్షన్‌తో ఫస్ట్ ర్యాంకు సాధించారు. మోనాస్ యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ స్కాలర్‌షిప్‌ను, 1978–81 లో పొందారు. ఆస్ట్రేలియా మోనాస్ యూనివర్సిటీ నుండి పీహెచ్‌డీ 1982లో అవార్డు పొందారు.

ఉద్యోగ పర్వం : సింగపూర్ నేషనల్ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్ లెక్చరర్‌గా 1982లో చేరారు. జులై 1988లో సీనియర్ లెక్చరర్‌గా పదోన్నతి సాధించారు. జులై 1997లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, జులై 2006లో ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది. 2016 వరకూ ఇదే పదవిలో కొనసాగి, పదవీ విరమణ పొందారు. 34 ఏళ్ల పాటు ఆచార్యుడిగా సింగపూర్ యూనివర్సిటీలో సేవలందించారు. అనంతరం ఎమెరిటస్ ప్రొఫెసర్‌గా అదే యూనివర్సిటీలో బాధ్యతలు స్వీకరించారు. విజిటింగ్ ప్రొఫెసర్‌గా 2017 నుండి 2021 వరకూ భారత దేశంలో వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చేశారు.

చేపట్టిన పదవులు, అవార్డులు : నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ 2003 నుంచి 2016 వరకూ డిప్యూటీ హెడ్ స్టూడెంట్, అకడమిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ బయో మాలిక్యులర్ ఇంజనీరింగ్ పదవి చేపట్టారు. తరవాత ప్రొఫెసర్ రీన్‌లూస్ మోనాస్ విశ్వవిద్యాలయంతో కలసి పనిచేశారు. అలాగే ప్రొఫెసర్ ఆంధ్రూ హోడ్లీతో కలసి పనిచేయడమే కాకుండా క్యోటో టోరంటో విశ్వవిద్యాలయాలను సందర్శించారు. ఆస్ట్రేలియాలోని కార్టిన్ విశ్వవిద్యాలయంలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా ప్రొఫెసర్ మోసెస్ టేడ్ తో కలసి పనిచేశారు. అప్పటికే క్రమం తప్పకుండా ఆస్ట్రేలియాలోని కర్టిన్ విశ్వవిద్యాలయం సందర్శించేవారు. రసాయన శాస్త్ర విభాగంలో 2 పరిశోధనా ప్రాజెక్టులపై అక్టోబర్ 1981–మార్చి నుంచి 1982 వరకూ విజయవంతంగా పూర్తి చేశారు. అలాగే విద్యార్థులకు పరిజ్ఞానం పెంచేందుకు పార్ట్ టైం ట్యూటర్‌గా ఐఐటీ కాన్పూర్, మోనాస్ విశ్వవిద్యాలయంలోనూ నిర్వహించేవారు. న్యూ ఢిల్లీలోని రీసెర్చ్ డవలప్‌మెంట్ ఇంజనీర్, ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ 1976 నుండి 78 వరకూ ఉన్నారు.

పరిశోధనలు : బహుళ ఆబ్జెక్టివ్ ఆప్టిమైజేషన్ పద్ధతులు, అప్లికేషన్‌లపై ప్రస్తుత దృష్టి సారించి, డిజైన్‌చేశారు. రసాయన, సంబంధిత ప్రక్రియ తీవ్రత పునరుద్ధరణపై పరిశోధన సాగించారు. 40 పుస్తకాలు అధ్యయనాలు చేసి, కెమికల్ ఇంజినీరింగ్‌లో పది పుస్తకాలు రాసారు. ప్రముఖ జర్నల్స్‌లో 216 పేపర్లు, 141 కాన్ఫరెన్స్ పేపర్లు, ప్రెజెంటేషన్ చేశారు. ప్రొసెస్ సిస్టమ్స్, ఇంజినీరింగ్, కవరింగ్, మోడలింగ్, ఆప్టిమైజేషన్, కెమికల్ నియంత్రణ. బయో సిస్టమ్స్, ఫిబ్రవరి 24, 2022 నాటికి గూగుల్ స్కాలర్ డేటా అను లేఖనాలు, 7677, హెచ్ ఇండెక్స్ 49, 10 ఇండెక్స్ 177. సీసీఎస్ రెడ్డి జి.పి.రంగయ్య సంయుక్తంగా వరల్డ్ సైంటిఫిక్ 2022 ద్వారా వేస్ట్ హీట్ రికవరీ, ప్రిన్సిపల్స్ అండ్ ఇండస్ట్రియల్ పై పుస్తకం రాసారు. జి.పి.రంగయ్య ఆంధ్రూ మోరిసన్ ద్వారా శక్తి, పునరుద్ధరణ, పునర్వినియోగంపై రిఫరెన్స్ మేన్యువల్ పుస్తకం, అలాగే మల్టి ఆబ్జెక్టివ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ అండ్ అప్లికేషన్, ఇన్ కెమికల్ ఇంజినీరింగ్, వరల్డ్ సైంటిఫిక్ 2009. స్టాకాస్టిక్ గ్లోబల్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ అండ్ అప్లికేషన్స్ ఇన్ కెమికల్ ఇంజినీరింగ్ వరల్డ్ సైంటిఫిక్ 2010. ప్లాంట్ వైడ్ కంట్రోల్, రీసెంట్ డలప్‌మెంట్ అండ్ అప్లికేషన్స్, కెమికల్ ఇంజనీరింగ్‌లో మల్టీ ఆబ్జెక్టివ్ ఆప్టిమైజేషన్ డవలప్‌మెంట్. రసాయన ఇంజినీరింగ్‌లో డిఫరెన్షియల్ ఏవాల్యూషన్, డవలప్‌మెంట్స్ అండ్ అప్లికేషన్స్ వరల్డ్ సైంటిఫిక్ 2017 మల్టీ ఆబ్జెక్టివ్ ఆప్టిమైజేషన్స్ టెక్నిక్స్ అప్లికేసన్ అండ్ కెమికల్స్. ఇంజినీరింగ్ రెండో ఎడిషన్, వరల్డ్ సైంటిఫిక్ 2017 జీవ ఇంధనాలు అభివృద్ధి కోసం ప్రాసెస్ సిస్టమ్ ఇంజనీరింగ్, బయో ఫ్యూయల్ డవలప్‌మెంట్ జాన్ విల్లే 2020.

పరిశోధన పర్యవేక్షణ

ఆచార్య జి. పాండురంగయ్య ఆధ్వర్యంలో 12 మంది పోస్ట్ డాక్టోరల్ ఫెలోస్, ఇంజినీర్ల పరిశోధన పర్యవేక్షణ చేశారు. 20 పీహెచ్‌డీలు, 25 మంది ఎం.ఇంజినీరింగ్, నాలుగు సెమిస్టర్‌లు, పరిశోధన ఆధారంగా 9 మంది ఎంఎస్సీ ఒక్క సెమిస్టర్ ఐచ్ఛిక పరిశోధన ప్రాజెక్టు, 200 మంది విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రాజెక్టులకు సహకారం అందించారు. ఆయన పరిశోధనకు గాను 2 మిలియన్ల కంటే ఎక్కువ పరిశోధక గ్రాంట్లు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు కూడా అందుకున్నారు. లూయిస్ విల్లే యూనివర్సిటీ ఆఫ్ అల్బెర్టా విశ్వవిద్యాలయం కర్టిన్ యూనివర్సిటీ ఆఫ్ న్యూ కాజిల్, క్విన్స్‌లాండ్ విశ్వవిద్యాలయం సదస్సులలో పరిశోధన పై పేపర్ ప్రెజెంట్ చేశారు. ఆంధ్రా యూనివర్సిటీ సెయిన్స్ మలేసియా యూనివర్సిటీ తదితర యూనివర్సిటీలలో పర్యటించారు.

బోధన

మాస్ అండ్ ఎనర్జీ బ్యాలెన్స్‌లు, హీట్ ట్రాన్స్ ఫర్, న్యూమరికల్ మెథడ్స్, ప్రాసెస్ ఫ్లోషీటింగ్,సిమ్యులేషన్, హీట్ ఇంటిగ్రేషన్ కోసం పించ్ అనాలిసిస్, ప్రాసెస్ మోడలింగ్ అండ్ ఆప్టిమైజేషన్, డేటా రీకన్సిలియేషన్ అండ్ గ్రాస్ ఎర్రర్ డిటెక్షన్‌బీ పెట్రోకెమికల్స్,

వ్యయ అంచనా, ఆర్థిక మూల్యాంకనం మరియు ఇంజనీరింగ్ నీతి,నిపుణత. సుమారు 30 సంవత్సరాల పాటు అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు వారి డిజైన్ ప్రాజెక్ట్‌లలో మార్గదర్శకత్వం వహించారు. ఈ ప్రాజెక్టులలో ప్రాక్టీస్ చేసే ఇంజనీర్ల భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసింది. ప్రాసెస్ సిమ్యులేటర్లు (ఆస్పెన్ ప్లస్, హైసిస్), పాలీమాత్, ఐఎంఎస్ఎల్ మాట్లాబ్ మరియు స్ప్రెడ్‌షీట్‌లను సంబంధిత కోర్సులు మరియు ప్రాజెక్ట్‌లలోకి ప్రవేశపెట్టడంలో మార్గదర్శకత్వం వహించారు. ప్రాసెస్ కంట్రోల్, ఫ్లూయిడ్ మెకానిక్స్, హీట్ మరియు మాస్ ట్రాన్స్‌ఫర్‌లో అండర్ గ్రాడ్యుయేట్ టీచింగ్‌లో కొత్త ప్రయోగాలు అభివృద్ధి చేసారు. స్థాయి, ఉష్ణోగ్రత, పీహెచ్ నియంత్రణ కోసం ప్రయోగాత్మక సౌకర్యాలు ప్రత్యక్ష డిజిటల్ నియంత్రణ కోసం మైక్రో కంప్యూటర్‌తో ఇంటర్‌ఫేస్ చేసేందుకు కృషి చేసారు. పరిశ్రమలో పాల్గొనేవారికి అనేక చిన్న కోర్సులను సహ–బోధించారు మంచి అకాడమిసియన్ గా పేరు తెచ్చుకున్నారు.

కుటుంబపర్యం

బీమవరంలో ఆచార్య జి. పాండు రంగయ్యకు కృష్ణకుమారితో వివాహం జరిగింది. ఆమె ఉద్యోగం చేసేవారు. ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె డాక్టర్ సరత్ జోష్న రెండవ కుమార్తె మాధవి ఫిజియోథెరఫీ ఆస్ట్రేలియాలో చదివారు. ఇద్దరకూ వివాహం చేసి ఆస్ట్రేలియాలోనే స్థిరపడ్డారు.



ఎమిరిటస్ ప్రొఫెసర్ జి. పాండురంగయ్య, ఎంటెక్, (ఐఐటీకె) పిహెచ్‌డి(మొనాస్), సింగపూర్ నేషనల్ యూనివర్సిటీ(ఎన్‌యుఎస్)

ఏయూ లో

తాను ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చదివే సమయంలో నేను నాన్ బోర్డర్ గా ఉండేవాడిని, ప్రతి రోజు యూనివర్శిటికి ఇంటి నుంచి వెళ్లే వాడిని, ఇక్కడ చదివిన విద్యార్థులు అందరూ మంచి ప్రతిభా వంతులు, అందరూ మంచి ఉద్యోగాల్లో సటిల్ అయ్యారు. ఏయూలో చదవడమే వారి అదృష్టంగా చెప్పాలి.నా తరగతిలో మంచి మిత్రులు ఉండే వారు బాష్కరమూర్తి, గోవర్ధనరావు తదితరులు ఉన్నారు. వారంతా మంచి మిత్రులు, నచ్చి ఆచార్యులు మంచి ప్రతిభా వంతులు ఆచార్య దక్షిణమూర్తిగారు. నేనంటే ప్రత్యేకమైన అభిమానం చూపేవారు. అందుకే నాకు కూడా ఆయనంటే గౌరవం మర్యాదలతో నడిచే వాడిని, మాతరగతికి వచ్చే ఆచార్యులు అందరూ మంచి ప్రతిభ గలవారు మంచి భోధన తోపాటు క్రమశిక్షణ కల్గిన విద్య అందించారు. విద్యార్థులు అందరూ అభివృద్ధికి కారణం ఇదే. జీవితంలో ఎలా అభివృద్ధి సాదించాలి అనే విషయం పై తరచూ ఆచార్యులు తెలిపే వారు.

విద్యార్థులకు సూచనలు

విద్యార్థులు క్రమశిక్షణ కల్గి ఉండాలి. ఆచార్యులపట్ల గౌరవ భావంతో ఉండాలి. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలు సాధించ వచ్చు. ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్లు మీరు ఏం కావాలనుకుంటున్నారో కలలు కనండి వాటిని సాధించడం కోసం నిరంతరం శ్రమించండి.



## ఏయూతో సెంటర్ ఫర్ యోగా వెల్‌నెస్ ఎంఓయూ




**ఏయూ న్యూస్, అక్టోబర్ :** విశ్వవిద్యాలయంతో సెంటర్ ఫర్ యోగా,వెల్‌నెస్ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, యోగా సెంటర్ కార్యదర్శి ప్రీతం లూక్స్‌లు సంతకాలు చేశారు. అవగాహన ఒప్పందంలో భాగంగా సెంటర్ ఫర్ యోగా-వెల్‌నెస్ కేంద్రంలో మూడు నెలల సర్టిఫికేట్, ఆరు నెలల డిప్లమా, ఏడాది కాల వ్యవధితో పీజీ డిప్లమా కోర్సులను యోగాలో అందిస్తారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా విభాగంతో సమన్వయం చేస్తూ ఈ కోర్సులను నిర్వహిస్తారు. కార్యక్రమంలో ఏయూ పాలక మండలి సభ్యులు జేమ్స్ స్టీఫెన్, కేంద్రం నిర్వాహకులు రతన్, పీటర్ తదిరతులు పాల్గొన్నారు.

## ఏయూలో స్కిల్ హబ్ నెలకొల్పండి

### కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శితో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చర్చ



ఏయూ న్యూస్, అక్టోబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో స్కిల్ హబ్‌ను నెలకొల్పాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్ర్యూనర్ షిప్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి అతుల్ కుమార్ తివారీని కోరారు. మంగళవారం న్యూ ఢిల్లీలో వీసీ ప్రసాద రెడ్డి తివారీతో సమావేశమై ఏయూలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులను నైపుణ్యాలతో సుసంపన్నం చేసే విధంగా స్కిల్ హబ్‌ను నెలకొల్పాలని కోరారు. వర్సిటీ పరంగా దీనికి అవసరమైన సహకారం తాము అందించడం జరుగుతుదన్నారు. కార్యక్రమంలో ఏఐసిటిఈ చీఫ్ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ద చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ సిద్ధాంతాలు మానసిక ధృఢత్వాన్ని ఇస్తాయి



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** గాంధీ సిద్ధాంతాలు సత్యం, దేవుడికి సంబంధించినవని, ప్రతి వ్యక్తికి మానసిక బలాన్ని, ధృఢత్వాన్ని ఇస్తాయని గాంధియన్ స్టడీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ అన్నారు. ప్రపంచ ఆరోగ్య మానసిక దినోత్సవం సందర్భంగా గాంధియన్ స్టడీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహాత్మా గాంధీ జీవితం, అనుభవాలను యువతో ప్రచారం చేసి, మానసికంగా, శారీరకంగా, ధృఢంగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధేయ పరిశోధకుడు రావప్రోలు సుబ్రహ్మణ్యంకు జ్ఞాపికను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ ఆశా ఇమ్మానుయేల్ రాజు, డాక్టర్ మున్నంగా నాగరాజు, డాక్టర్, కృష్ణవీర్ అభిషేక్ పాల్గొన్నారు.

## ఈ వారం డాక్టరేట్లు

### తెలుగు విభాగంలో గిరిజా రమణకుమారికి పీహెచ్‌డీ



**ఏయూ న్యూస్, అక్టోబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం** విద్యా విభాగంలో చేకూరి గిరజా రమణ కుమారికి ఏయూ డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ ఆర్ శివప్రసాద్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ అవార్డు లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో గిరిజ రమణ కుమారికి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు. పలువు బోధనేతర సిబ్బంది అభింనందించారు.

### మెరైన్ లివింగ్‌లో నరేష్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రీసోర్సెస్ విభాగంలో పరిశోధన చేసిన ఎం. నరేష్‌కు పీహెచ్‌డీ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో ఎం.నరేష్‌కు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు. అలాగే విభాగం ఆచార్యులు పరిసోధకులు శుభాకాంక్షలు తెలిపారు.

### కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో నీలమరామిరెడ్డికి డాక్టరేట్




**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభా గంలో పరిశోధక విద్యార్థి నీలిమ రామిరెడ్డికి డాక్టరేట్ లభించింది. కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎ.నరసింహ రావు పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో నీలిమకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

### ఏయూ కంప్యూటర్ సైన్స్‌లో శేఖరమహంతి నందినికి డాక్టరేట్




**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశోధన చేసిన శేఖర మహంతి నందినికి పీహెచ్‌డీ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందిం చారు. ఈ సందర్బంగా ఆచార్య జేమ్స్ స్టీఫెన్ శుభాకాంక్షలు తెలిపారు.

### తెలుగు విభాగంలో శివయ్య రాజులపతికి డాక్టరేట్




**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పరిశోధన చేసిన శివయ్య రాజులపతికి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో శివయ్య రాజులపతికి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విభాగం అచార్యులు, సహ పరిశోధకులు శివయ్య రాజులపతికి శుభాకాంక్షలు తెలిపారు.

### ఇనిస్ట్రిమెంట్ టెక్నాలజీలో సునీల్ కుమార్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇనిస్ట్రుమెంట్ టెక్నాలజీ పరిశోధక విద్యార్థి ఎ.సునీల్‌కుమార్‌కు డాక్టరేట్ లభించింది. రీసెర్చ్ డైరెక్టర్‌లు ప్రొఫెసర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.కమల కుమారిల పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో సునీల్ కుమార్‌కు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## ఇంటర్నల్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్-ఐవిఎల్‌పి 2022 ప్రోగ్రామ్‌కు

# ఈసీ మెంబర్ డాక్టర్ కృష్ణమంజరి పవార్ ఎంపిక

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ స్పాన్సర్ చేస్తున్న ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్-ఐవిఎల్‌పి 2022 కోసం ఫార్మాస్యూటికల్స్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ఆంధ్రా యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎ కృష్ణమంజరి పవార్ ఎంపికయ్యారు. విదేశీ అభిప్రాయ నాయకుల కోసం కార్యక్రమాలు. 300 మంది ప్రస్తుత మరియు మాజీ ప్రభుత్వాధినేతలతో సహా 1,30,000 కంటే ఎక్కువ మంది పాల్గొనేవారు ఈ కార్యక్రమం ఆధ్వర్యంలో యునైటెడ్ స్టేట్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భారతీయ పౌర సమాజం, రాజకీయాలు మరియు ప్రభుత్వానికి చెందిన పలువురు ముఖ్య సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం వాషింగ్టన్, డీసీలో, సోమవారం, అక్టోబర్ 24, 2022 నాడు ప్రారంభించబడుతుంది మరియు వివిధ విశ్వవిద్యాలయాలు మరియు పరిశోధనల సందర్శనతో పాటు నవంబర్ 11, 2022 శుక్రవారం ముగుస్తుంది. యుఎస్‌లోని వివిధ స్టేట్ నగరాల్లో కేంద్రాలు. ఇది 3 వారాల సమూహ ప్రాజెక్ట్, "హిడెన్ నో మోర్: ఎస్‌టిఇఎమ్ సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ మరియు గణితంలో మహిళా నాయకులను సాధికారత కల్పించడం, ఇది వాషింగ్టన్ డిసి లో ప్రారంభమై



లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియా, యుఎస్ఏలో ముగుస్తుంది. ఎస్‌టిఇఎం లో మహిళలు మరియు తక్కువ ప్రాతినిధ్యం లేని ఇతర సమూహాల సమర్థవంతమైన నియామకం, శిక్షణ మరియు అభివృద్ధి మరియు వారు వారి స్వంత దేశాల్లో మహిళలకు అవకాశాలను సంస్థాగతీకరించడం ఎలాగో బోధిస్తారు. ఈ ప్రాజెక్ట్ మహిళల సహకారం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంపొందించే యుఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ యొక్క వ్యూహాత్మక లక్ష్యానికి మద్దతు ఇస్తుంది మరియు ఎస్‌టిఇఎం రంగాలలో మహిళల ఉపాధి పురోగతిపై దృష్టి సారిస్తుంది మరియు వారు తదుపరి తరానికి ఎలా మార్గదర్శకత్వం

### అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

వహిస్తున్నారో తెలియజేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా, వివిధ దేశాల నుండి ఎంపిక చేసిన 50 మంది మహిళలలో, డాక్టర్ కృష్ణమంజరిపవర్, అసోసియేట్ ప్రొఫెసర్, ఇ.సి., సభ్యుడు, ఏయూ. కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, ఆంధ్రా యూనివర్శిటీ, భారతదేశం నుంచి ప్రాతినిధ్యం వహించబోతున్నారు. యువ అధ్యాపకులు శక్తిమంతమైన నిర్వాహకులుగా ఆంధ్రా యూనివర్సిటీకి గర్వకారణం, వీరు వృత్తిరీత్యా విదేశీ సహకార పరిశోధనను తిరిగి తీసుకురాబోతున్నారు, తద్వారా భవిష్యత్ దృక్కోణాలలో ప్రపంచవ్యాప్తంగా వారి దృష్టిని ప్రపంచవ్యాప్తంగా గ్రహించేలా విద్యార్థి సమాజాన్ని ప్రేరేపించారు. ఈ ఘనత సాధించిన డాక్టర్ కృష్ణమంజరి పవార్‌కు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి, ప్రొఫెసర్ వీ కృష్ణమోహన్, ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్, ప్రొఫెసర్ శోభాశ్రీ, ఏయూ ఫార్మసిటికల్ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

# సెల్ఫ్ సపోర్ట్ మోడ్‌లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్‌లో సెల్ఫ్ సపోర్ట్ మోడ్‌లో ఎంబీఏ,ఎంసీఏ ఫుల్‌టైం కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.ఎ.నాయుడు తెలిపారు. దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, ఆంధ్రా యూనివర్శిటీలో అందించే సెల్ఫ్ సపోర్ట్ మోడ్‌లో ఎంబీఏ (పూర్తి సమయం) కోర్సులో అడ్మిషన్ల కోసం అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో అందించే ఎంఈసీ పూర్తి సమయం సెల్ఫ్ సపోర్ట్ మోడ్ కోర్సు, 2022-23 విద్యా సంవత్సరానికి కూడా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సెల్ఫ్ సపోర్ట్ మోడ్‌లో ఎంబీఏ (పూరి సమయం)లో ప్రవేశానికి అర్హత ఏయూ ఐసెట్ 2022 అడ్మిషన్‌కు పేర్కొన్న విధంగానే ఉంటుంది,ే ఎస్ఎస్‌సిలోని సబ్జెక్టులలో ఒకటైన గణితంతో కనీసం మూడేళ్ల వ్యవధి గల ఏదైనా డిగ్రీ. అర్హత పరీక్షలో కనీసం 50% మార్కులు (రిజర్వ్ కేటగిరీకి చెందిన అభ్యర్థుల విషయంలో 45% మార్కులు సాదించిన వారు విద్యార్థులు అర్హులు. ఎంసీఏ లో ప్రవేశానికి అర్హత (పూరి సమయం) స్వీయ మద్దతు మోడ్‌లో ఏపీఐసిఇటి-2022 అడ్మిషన్ కోసం పేర్కొన్న విధంగానే ఉండాలి, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన డిగ్రీ. కనీసం 50% మార్కులు (45% మార్కులు ఉన్న అభ్యర్థులు అర్హులు. రిజర్వ్ చేయబడిన కేటగిరీక అర్హత పరీక్షలో లేదా 10+2 స్థాయిలో లేదా గ్రాడ్యుయేషన్ స్థాయిలో గణితంతో బీఎస్సీ/బీకాం/బీఏ ఉత్తీర్ణత సంబంధిత విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం అదనపు బ్రిడ్జ్ కోర్సుల అర్హత పరీక్షలో కనీసం 50% మార్కులు (రిజర్వ్ కేటగిరీకి చెందిన అభ్యర్థుల విషయంలో 45% మార్కులు కల్గి ఉండాలి. రిజర్వేషన్ రూల్ ప్రకారం సీట్లు భర్తీ చేస్తారన్నారు. సీట్ల కళాశాల స్పెషలైజేషన్ సంఖ్య ఎంబీఏ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్ 44, ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఎంబీఏ-ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ 44, ఎంబీఏ-మానవ వనరుల నిర్వహణ 44.ఎంసీఏ 10 ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్,ఎంబీఏ కోసం నిర్దేశించిన కోర్సు ఫీజు ఏడాదికి రూ.1,50,000/-. ఎంసీఏ కోసం నిర్దేశించిన కోర్సు ఫీజు సంవత్సరానికి రూ.1,25,000/- ఏపీఐసిఇటి-2022 ర్యాంక్ ప్రకారం సీట్లు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అర్హత పరీక్షలో పొందిన మార్కుల మెరిట్ ఆర్డర్ ప్రకారం మిగిలిన సీట్లు భర్తీ చేస్తామన్నారు. అభ్యర్థులు రూ. 2000/- చెల్లించాలి, డి.డి. రూపంలో చెల్లించాలి. రిజిస్ట్రార్, ఏయూకి అనుకూలంగా డ్రా చేయబడింది. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ అండ్ అడ్మిషన్స్ అకౌంట్, ఆంధ్రా యూనివర్సిటీ. రూ.600/- ప్రవేశ కౌన్సెలింగ్ రుసుము. అభ్యర్థులు www.audoa.in వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారమ్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అన్ని విధాలుగా నింపిన దరఖాస్తు డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్, ఆంధ్రా యూనివర్సిటీ, విజయనగర్ ప్యాలెస్, పెదవాల్తేర్ విశాఖపట్నం-530017కు పోస్ట్ ద్వారా లేదా వ్యక్తిగతంగా బాక్సులో వేయాలి. తాత్కాలిక షెడ్యూల్: నోటిఫికేషన్ తేదీ 13-10-2022 అప్లికేషన్ డౌన్‌లోడ్ ప్రారంభం 13-10-2022 పూరించిన దరఖాస్తును స్వీకరించడానికి చివరి తేదీ 22-10-2022 సాయంత్రం ఐదు గంటలలోగా అందించాలన్నారు. కౌన్సెలింగ్ తేదీ అండ్ సమయం అక్టోబర్ 25న 10 గంటలకు అడ్మిషన్స్ కార్యాలయంలో జరుగుతుందన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు తీసుకు రావల్సిన సర్టిఫికేట్‌ల వివరాలు, ఒరిజినల సర్టిఫికేట్స్ తో అభ్యర్థులు హాజరు కావాల్సి ఉంటుంది. సీటు కేటాయించబడినట్లయితే, కౌన్సెలింగ్ సమయంలో నిర్ణీత రుసుము చెల్లించడానికి సిద్ధంగా ఉండాలి. అన్ని అడ్మిషన్లు బ్రోచర్‌లో పేర్కొన్న అర్హత ప్రమాణాల లోబడి ఉంటాయి. సర్టిఫికేట్లు సమర్పించేందు కు, రుసుం చెల్లింపులకు సమయం ఉండదని సూచించారు.

ఏపీఐసిఇటి-2022 ర్యాంక్ కార్డ్, బదిలీ సర్టిఫికేట్ (టి.సి) డిగ్రీ మార్కుల మెమోలు, కన్సాలిడేటెడ్ మార్కుల మెమో, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికేట్, ఇంటర్మీడియట్ మార్క్స్ మెమో, డిప్లొమా మార్క్స్ మెమో, ఎస్ఎస్‌సి లేదా దానికి సమానమైన మార్కుల మెమో,9వ తరగతి నుండి డిగ్రీ వరకు స్టడీ సర్టిఫికెట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంబంధించి నిర్ణీత అధికారి ద్వారా జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రం ను అభ్యర్థులు తీసుకు రావల్సిఉంటుందని తెలిపారు. ఈ సెల్ఫ్-సపోర్టింగ్ సీట్లకు ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ అండ్ స్కాలర్‌షిప్ వర్తించదు ఈ కేటగిరీ కింద అడ్మిట్ అయిన అభ్యర్థులందరూ ఫీజును స్వయంగా భరించాల్సి ఉంటుం దన్నారు. వివరాల కోసం www.audoa.inవెబ్‌సైట్‌ను సందర్శించవచ్చన్నారు. ఇతర వివరాలకు ఏయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో స్వయంగా కూడా సంప్రదించవచ్చన్నారు.

## 4 సంంత్సరాల బీఎస్‌సి(హానర్స్)+ 1 సంవత్సరం ఎంఎస్‌సి ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సులలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

నాల్గు సంవత్సరాల బీఎస్‌సీ హనర్స్ + ఏడాది ఎంఎస్‌సీ ఫుడ్ సైన్స్ టెక్నాలజీ ప్రోగ్రాంనకు సంబంధించి మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. 2022-23 విద్యా సంవత్సరానికి విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీలోని కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలోని ఫుడ్, న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ విభాగంలో సెల్ఫ్-సపోర్ట్ ప్రోగ్రామ్ కింద బహుళ ప్రవేశ మరియు నిష్క్రమణ ఎంపికతో ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రోగ్రామ్ అందించబడుతుంది. అర్హత ఇన్‌టేక్ సీట్లు ప్రతిపాదిత రుసుము (రూ.)1 బీఎస్‌సీ(ఆనర్స్.) + 1 సంవత్సరం ఎంఎస్‌సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంటర్మీడియట్ లేదా +2 లేదా గణితం, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ లేదా బయాలజీతో ఏదైనా ఇతర సమానమైన పరీక్షలు కనీసం 50% మార్కులతో (రిజర్వ్ చేయబడిన కేటగిరీల విషయంలో 45%) ఫీజు 65,000, స్పాట్ అడ్మిషన్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్, ఆంధ్రా యూనివర్శిటీ, విజయనగర్ ప్యాలెస్, పెదవాల్తైర్, విశాఖపట్నంలో మిగిలిన సీట్లకు మాత్రమే ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఆధారంగా నిర్వహించబడతాయి. బీఎస్ఏసీ హానర్స్ + 1 సంవత్సరం ఎంఎస్‌సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రవేశాలకు క్వాలిఫైయింగ్ పరీక్షలో పొందిన మార్కుల మెరిట్ ఆర్డర్ ప్రకారం ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో కేటాయిస్తారు. ఇంతకు ముందు దరఖాస్తు చేసుకోని నమోదు చేసుకోని అభ్యర్థులు రిజిస్ట్రేషన్ మరియు ప్రాసెసింగ్ ఫీజు కోసం రూ.2000/- చెల్లించాల్సి ఉంటుంది. రూ.600/- ప్రవేశ కౌన్సెలింగ్ రుసుము చెల్లించాలి. ఎన్ఇపి ప్రోగ్రామ్ కింద కోర్సులో ప్రవేశం మరియు నిష్క్రమణ కోసం విద్యార్థులకు వివిధ ఎంపికలు అందించబడ్డాయి. కోర్సు సంవత్సరాలు సెమిస్టర్ నిష్క్రమణ ఎంపిక ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ 1 సంవత్సరం (2 సెమిస్టర్లు) సర్టిఫికేట్ అందించడం జరుగుతుంది. 2 సంవత్సరాలు (4 సెమిస్టర్లు) డిప్లొమా,3 సంవత్సరాలు (6 సెమిస్టర్లు) బ్యాచిలర్ డిగ్రీ4 సంవత్సరాలు (8 సెమిస్టర్లు) ఆనర్స్‌తో బ్యాచిలర్స్ డిగ్రీ,ఎంఎస్‌సీ ఫుడ్ సైన్స్ అండ్‌టెక్నాలజీ 5 సంవత్సరాలు (10 సెమిస్టర్లు) మాస్టర్స్ డిగ్రీ కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు అన్ని సర్టిఫికేట్‌లను ఒరిజినల్‌లోతీసుకు రావల్సి ఉంటుంది. టు సీట్లు కేటాయించబడినట్లయితే, కౌన్సెలింగ్ సమయంలో నిర్ణీత రుసుము చెల్లించడానికి అభ్యర్థులు సిద్ధంగా ఉండాలి. అన్ని అడ్మిషన్లు బ్రోచర్‌లో పేర్కొన్న అర్హత ప్రమాణాల లోబడి ఉంటాయి. సర్టిఫికేట్‌లను ఇచ్చేందుకు గడువు, రుసుము చెల్లింపు కోసం సమయం పొడిగింపు మంజూరు చేయబడదని ఏయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిసన్స్ డైరెక్టర్ ఆచార్య డి.ఎ. నాయుడు తెలిపారు. ఈ సెల్ఫ్-సపోర్టింగ్ కోర్సులకు ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ అండ్ స్కాలర్‌షిప్ వర్తించదని అభ్యర్థులు కు సూచించారు. అడ్మిట్ అయిన అభ్యర్థులందరూ ఫీజును పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కోన్నారు. అడ్మిషన్స్ వివారలకు ఏయూ అడ్మిషన్స్ వెబ్‌సైట్ ను www.audoa.in సందర్శించవచ్చు వచ్చన్నారు. అభ్యర్థులు అడ్మిషన్స్‌కు ఓరిజనల్స్ సర్టిఫికేట్స్ తోపాటు జెరాక్స్ రెండు సెట్స్, ఫోటవులు, కోర్సు ఫీజు, కౌన్సిలింగ్ ఫీజుతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

# ఏయూను సందర్శించిన సింగపూర్ నేషనల్ యూనివర్సిటీ ఎమెరేట్స్ ప్రొఫెసర్‌జి. పాండురంగయ్య



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి సింగపూర్ నేషనల్ యూనివర్సిటీ ఎమిరిటస్ ప్రొఫెసర్ జి. పాండురంగయ్య అక్టోబర్ 13న ఏయూను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో సమావేశమయ్యారు. ఏయూ లో పరిశోధన, అకడమిక్ పరంగా పాఠ్యాంశాల బోధన తదితర విషయా లను చర్చించారు. యూనివర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి, ఇంక్యుబేషన్ గురించి వీసీ వివరించారు. జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రొఫెసర్ పాండు రంగయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో గెస్ట్ లెక్చర్ ఇచ్చేందుకు ఆహ్వానించారు. ఇందుకు ఆచార్య పాండురంగయ్య సుముఖత వ్యక్తం చేశారు. సింగపూర్ నేషనల్ యూనివర్సిటీలో 40 ఏళ్లపాటు పనిచేసి అనేక పరిశోధనలు చేశారు. ఆంధ్రా యూనివర్సిటీ కెమికల్ ఇంజినీరింగ్ విభాగం పూర్వ విద్యార్థిగా తాను వర్సిటీకి సేవలందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అనంతరం ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశ్రమలలో కెమికల్ ఇంజినీర్ పాత్ర 4.0 అనే అంశంపై యూజీ, పీజీ విద్యార్థులకు అతిథి ఉపన్యాసం చేశారు. అనంతరం రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ విభాగం హెడ్ ఆచార్య ఆర్. పద్మశ్రీ, ఆచార్య ఎస్‌వి. నాయుడు, సివిల్ ఇంజినీరంగ్ హెడ్ ఆచార్య సత్యనారాయణరెడ్డి, ప్రొఫెసర్ టి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అతిథి ఉపన్యాసం అనంతరం విద్యార్థులు పరిశోధకులు, ఆచార్యులు ఆచార్య రంగయ్యను ఘనంగా సత్కరించారు.

# సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్‌లో చైల్డ్ లైన్ సమావేశం



ఏయూ న్యూస్, అక్టోబర్ : చైల్డ్‌లైన్ -1098 నోడల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 12న ఆంధ్రా యూనివర్సిటీ సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్‌లో ఛైల్డ్‌లైన్‌తో గవర్నమెంట్, స్వచ్ఛంద సేవా సంస్థల సమన్వయం (కో-ఆర్డినేషన్) అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిది గా సీనియర్ సివిల్ జడ్జ్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ(డిఎల్ఎస్ఎ) కార్యదర్శి కె.కె.వి. బులికృష్ణ మాట్లాడుతూ చైల్డ్ లైన్ విశాఖపట్నం, ఆపదలో ఉన్న బాలలలకు రక్షణగా విశేష సేవలందిస్తుందన్నారు. బాలలకు పునరావాశం, వారు తిరిగి చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గౌరవ అతిథిగా హాజరైన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్(ఎస్‌సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారామ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ప్రోత్సహించేవారిపైన బాలల హక్కు లు హరించేవారిపైనా కఠిన చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఏసీపీ ఈస్ట్ ఎస్.ఆర్ హర్షిత మాట్లాడుతూ బాలల అక్రమ రవాణాను బాలల ను యాచకులుగా ప్రోత్సహించి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.చిన్మయిదేవి మాట్లాడుతూ జిల్లా మహి ళా శిశు సంక్షేమ శాఖలో ఉన్న అన్ని డిపాం ్టమెంట్స్ చైల్డ్‌లైన్‌తో సమన్వయమై పనిచెయ్యా లని, బాలల అభ్యున్నతి ప్రధానంగా ఉండాలని సూచించారు. బాలల సంక్షేమ కమిటీ(సిడబ్ల్యుసి) ఛైర్‌పర్సన్ రాధ మాట్లాడుతూ బాలల అవసరం మేరకు వారికి ఆశ్రయం కల్పించడం, తిరిగి వారిని తల్లిదండ్రుల వద్దకు చేర్చడంలో చైల్డ్ లైన్ సమన్వయం అభినందిచదగినదన్నారు. నరవ ప్రకాశరావు, విశాఖ స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాల న్నారు. ఆంధ్రా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరినాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీడ్ ఆర్గనైజేషన్ కార్యదర్శి వి. సన్యాసిరాజు, నేచర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి హైమావతి, విశాఖ స్వచ్ఛంద సేవా సంస్థల ఫోరం అధ్యక్షుడు డాక్ట శశిప్రభ, ప్రగ్యాన్ కుమార్, నోడల్ ఛైల్డ్ లైన కో-ఆర్డినేటర్ డాక్టర్ సూరిబాబు, చైల్డ్ లైన్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ డేవిడ్ రాజు 50 ప్రభుత్వ శాఖల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధిలు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి విధిగా 6 నెలలు ఇంటర్న్‌షిప్ చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి



వాటి పనితీరు తెలుసుకొనేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. అదే విధంగా ప్రతి కళాశాలలోనూ రీసెర్చ్ గైడ్స్ ఉండాలని, 2025 నాటికి ఏయూ అనుబంధ కళాశాలలు అన్నీ నాక్(ఎన్ఏఏసి)కి వెళ్లేందుకు సిద్ధమవ్వాలని తెలిపారు. ఈ విషయమై అనుబంధ కళాశాలలకు ఉపయుక్తంగా సుమారు 50 మందితో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనుబంధ కళాశాలలు ఏయూతో అవగాహన ఒప్పందం(ఎంఓయు) కుదుర్చుకొని, తద్వారా విద్యార్థులు, ఆచార్యుల బదలాయింపు కుదురుతుందన్నారు. ఏయూ అనుబంధ కళాశాలలు అన్నింటి నుండి కమ్యూనిటీ డవలప్‌మెంట్ కో-ఆర్డినేటర్‌లు, ఇంటర్న్‌షిప్ కో-ఆర్డినేటర్లను సిద్ధం చేయాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సులకు సైతం దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, సీడీసీ డీన్ ఆచార్య ఎన్. సత్యనారాయణ ఇసి మెంబర్ డాక్టర్ ఎం.వి. సాయిదేవమణి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏయూలో ఆర్ఐఎన్ఎల్ చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు

▸▸ మొదటి పేజీ తరువాయి

అందిస్తున్నారని, అవి సంస్థ ప్రగతికి దోహదపడుతుందన్నాయన్నారు. ఏయూకు త్వరలో మరొక చెయిర్ ప్రొఫెసర్‌ను మంజూరు చేస్తామన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ ద్వితీయ సెమిష్టర్ విద్యార్థులకు ఇండస్ట్రీ 4.0ను బోధన అంశంగా చేర్చడం జరుగుతుందన్నారు. తద్వారా పరిశ్రమల అవసరాలు, మార్పులు, ప్రగతి, భవిష్యత్ విస్తృతిపై అవగాహణ ఏర్పడుతుందన్నారు. ఆర్ఐఎన్ఎల్‌తో ఏర్పాటైన చెయిర్ ప్రొఫెసర్ ఏయూ శిక్షతో కలికితురాయిగా నిలుస్తుందన్నారు. దేశంలోనే అత్యుత్తమ, వైవిధ్యమైన కేంద్రంగా ఆర్ఐఎన్ఎల్-ఏయూ మెడికల్ జెనిటిక్స్ సెంటర్ నిలుస్తుందన్నారు. ఆర్ఐఎన్ఎల్ అందించిన చెయిర్ ప్రొఫెసర్‌తో ఏయూలో ఇప్పటికే 10 చెయిర్‌లు ఏర్పాటు అయ్యాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ పరిశ్రమలు, విశ్వవిద్యాయాలు కలసి సాగాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక అవసరత కలిగిన అంశాలపై పరిశోధనలు చేయడానికి కృషిచేస్తామన్నారు. ఆర్ఐఎన్ఎల్ అందిస్తున్న సహకారం వర్సిటీకి మరింత విలువను జోడిస్తుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, డీన్‌లు ఆచార్య ఎన్.కిషోర్ బాబు, కె.బసవయ్య, ప్రిన్సిపాల్ టి.శోభశ్రీ, ఇసి సభ్యులు క్రిష్ణమంజరి పవార్, జేమ్స్ స్టీఫెన్, ఓఆర్ఎంరావు, స్టీల్‌ప్లాంట్ ఉన్నతాది కారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏయూ తరపున సిఎండి అతుల్ భట్‌ను సత్కరించారు.









# విశ్వ విద్యాలయ స్థాయి ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్‌కు ఎంపికలు

ఏయూ న్యూస్, అక్టోబర్ : ఎన్ఎస్ఎస్ ఆంధ్రా యూనివర్సిటీ, ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టరేట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీలో ప్రీ రిపబ్లిక్‌డే పెరేడ్‌లో పాల్గొనేందుకు ఎంపిక శిబిరాన్ని అక్టోబర్ 11న నిర్వహించారు. ఈ ఎంపిక శిబిరాన్ని ఏయూ పరిధిలోని రెండు జిల్లాల నుండి సుమారు 70 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు హాజరయ్యారు. ఈ వలంటీర్లను ఎత్తు, దేహదారుఢ్యం, మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక నృత్యం, ఎన్ఎస్ఎస్ పై అవగాహన వంటి విషయాల్లో పరీక్షలు నిర్వహించి, ప్రతిభ ప్రదర్శించిన వారిని ఎంపిక చేస్తారు. ఇందులో ఎంపికైన వలంటీర్లు గుజరాత్‌లో జరిగే వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ శిక్షణ శిబిరంలో పాల్గొంటారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరినాథ్ తెలిపారు. వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ తరువాత వలంటీర్లను ఒక నెల రోజుల పాటు దేశ రాజధాని ఢిల్లీలో శిక్షణతో పాటు రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. అదే విధంగా వీరు దేశ ప్రధాని, రాష్ట్రపతి, ఇతర అధికారులను కలుసుకొనే గొప్ప అవకాశం లభిస్తుందని ఎన్ఎస్ఎస్ ఐ.టి.ఐ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రామచంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ప్రోగ్రాం అధికారులు, ఎన్ఎస్ఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభకు నిలయం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల



ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఏయూసీఇ) 1946లో స్వాతంత్ర్యానికి ముందు కాంపోజిట్ మద్రాసు రాష్ట్రంలో ప్రారంభమైంది. అయితే, ఆంధ్రా యూనివర్శిటీ క్యాంపస్‌లో సాంకేతిక విద్యకు బీజాలు 1933లోనే షుగర్ టెక్నాలజీ, ప్రస్తుత విభాగం ప్రారంభంతో ప్రారంభమయ్యాయి. కెమికల్ ఇంజనీరింగ్. మంజూరు తర్వాత 1946లో, కళాశాల మొదట్లో మద్రాసు రాష్ట్రంలోని కొకనాడా (ప్రస్తుత కాకినాడ)లో ఉంది. 1955లో సంయుక్త మద్రాసు ప్రభుత్వం నుండి రాష్ట్ర విభజన జరిగిన తర్వాత, యూనివర్సిటీ క్యాంపస్‌లో ఇంజనీరింగ్-మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ ప్రధాన శాఖల విభాగాలు స్థాపించారు. ప్రస్తుత ఏయూసిఇ క్యాంపస్ (ఆంధ్ర విశ్వవిద్యాలయం యొక్క నార్త్ క్యాంపస్) 1955లో 160 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది. ఈ మార్పు వల్ల నార్త్ క్యాంపస్ ప్రస్తుత ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలగా మంచి ర్యాంకింగ్ తో నిల్చింది. 1933 నాటి కెమికల్ టెక్నాలజీ షుగర్ టెక్నాలజీ విభాగం కూడా 1962లో క్యాంపస్‌ను మరింత బలోపేతం చేస్తూ నార్త్ క్యాంపస్‌కు మార్చబడింది. బేసిక్ సైన్సెస్‌లోని నాలుగు విభాగాలు 1979లో వ్యక్తిగత విభాగాలుగా అప్‌గ్రేడ్ చేయబడ్డాయి. సంవత్సరాలుగా ఏయూసిఇ మరింత అభివృద్ధి సాదించి వేలాది మంది విద్యార్థులను ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దేందుకు నిల్చింది. క్యాంపస్ ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక సంస్థలతో సమానంగా పరిశోధనలతో పాటు 17 యుజి మరియు 35 పిజి ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. దేశంలోని ప్రభుత్వ యాజమాన్యంలోని సాంకేతిక సంస్థలలో (ఏయుసీఇ) ప్రఖ్యాత సంస్థ నిర్వహించిన ఇటీవల సర్వేలో దేశంలో కొనసాగుతున్న సాంకేతిక విప్లవం మరియు వ్యవస్థాపక నైపుణ్యాలలో దేశానికి నాయకత్వం వహించడంలో విద్యార్థులను ప్రేరేపించే అధ్యాపకులు కళాశాల యొక్క బల మైన క్యాంపస్ గా ఉంది. బలమైన పూర్వ విద్యార్థుల సంఘం సాధ్యమైన ప్రతి విధంగా క్యాంపస్ యొక్క మొత్తం అభివృద్ధికి తన శక్తిని అందిస్తుందిబి డాక్టర్ వైవిఎస్ మూర్తి ఆడిటోరియం, నార్త్ క్యాంపస్ హెల్త్ సెంటర్ పూర్వ విద్యార్థులచే నిర్మించబడ్డాయి, డిపార్ట్‌మెంట్ల ఫ్యాకల్టీలు ప్రజలతో సంప్రదింపులతో పాటు వ్యక్తిగత పరిశోధనలో నిమగ్నమై ఉన్నారు.

## ప్రైవేట్ మరియు జాతీయ పరిశోధన సంస్థలు

దేశంలో సాంకేతిక విద్యను అభివృద్ధి చేయడానికి ప్రపంచ బ్యాంకు నిధులతో కూడిన ప్రాజెక్ట్ అయిన టెక్నికల్ ఎడ్యుకేషన్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా కళాశాలకు అభివృద్ధి కి కృషి జరుగుతుంది. దేశంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో ఏయుసీఈ నెం.1 స్థానంలో నిలవడం గర్వించదగ్గ విషయం. ఏయూఎఇ, సాంకేతిక మద్దతు లేదా ఇతరత్రా కోరినప్పుడల్లా ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థకు సహాయం చేయడానికి మరియు మద్దతు ఇవ్వడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఏపీసీఆర్‌డిఎ యొక్క మొట్టమొదటి రిక్రూట్‌మెంట్ పరీక్షను విజయవంతంగా నిర్వహించడం ఏయుసీఏ యొక్క టోపీలో ఒక రెక్క. క్యాంపస్‌లోని విద్యార్థులు దేశంలోని అన్ని ప్రముఖ ప్లేయర్‌లలో ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా ప్లేస్‌మెంట్‌లను పొందుతున్నారు, ఒకవైపు బంగాళాఖాతంలోని ప్రశాంతమైన నీలి జలాలతో క్యాంపస్ యొక్క సహజ సౌందర్యం మరియు మరోవైపు పచ్చని కైలాసగిరి కొండ విద్యా ఔత్సాహికులను పిలుస్తుంది.

## ప్రిన్సిపాల్ సందేశానికి స్వాగతం

ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థి సమాజానికి సాంకేతిక గమ్యస్థానంగా ఉద్భవించింది, నేను ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, "నేర్చుకోండి-సృష్టించండి-పోటీ" తత్వశాస్త్రంపై బలమైన నమ్మకం ఉంది. విద్యార్థుల లెర్నింగ్ మిషన్ యొక్క కొలతలలో, తరగతి గది ఆధునీకరణ, అత్యాధునిక పరికరాలు,మెషినరీతో ప్రయోగశాలల నిర్వహణ వంటి అత్యుత్తమ మౌలిక సదుపాయాలను సంస్థ కల్గి ఉంది. అన్ని ప్రోగ్రామ్‌ల పాఠ్యాంశాలు ఇతర జాతీయ స్థాయి సాంకేతిక సంస్థలతో సమానంగా రూపొందించబడ్డాయి. పాఠ్య ప్రణాళిక రూపకల్పనలో ఏఐసిటిఈ ఆదేశాలను పరిశీలిస్తున్నారు. అత్యున్నత ర్యాంక్‌తో ఎన్‌బీఏ ద్వారా ప్రోగ్రామ్‌ల అక్రిడిటేషన్‌ను పొందేందుకు రోడ్ మ్యాప్ రూపొందించబడింది. విద్యార్థి కేంద్రీకృత అభ్యాసం వైపు సంస్థాగత సంస్కృతి నడుపబడుతోంది. గేట్(జిఏటిఇ) కోసం విస్తృతమైన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ మరియు ప్రత్యేక తరగతులను అందించడం ద్వారా విద్యార్థులకు మార్గాలు మెరుగుపడతాయి. అండర్ గ్రాడ్యుయేట.పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ యొక్క స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను ఉపయోగించుకుంటున్నారని. విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుంది.అధ్యాపక సభ్యులందరూ తమ ఔట్రీచ్‌ను పెంచుకోవడానికి ప్రోత్సహిస్తున్నారు. పరిశ్రమ,ఇన్‌స్టిట్యూషన్ ఇంటరాక్షన్‌ను ప్రోత్సహించే ప్రక్రియలో ఈ ఉత్ప్రేరకంలో టిఇక్యూఐపి-III ఉత్ప్రేరకం అవుతుంది. ఇన్‌స్టిట్యూషన్ ప్రిన్సిపాల్‌గా, ప్రధాన యోగ్యతతో కూడిన సమూహాలను ఏర్పాటు చేయడంలో నా చొరవ ఉత్తమ ఫలితాలను ఇచ్చింది మరియు సహకార పరిశోధన కోసం పరిశ్రమ ద్వారా అధ్యాపకులను పెద్ద ఎత్తున ఆహ్వానిస్తున్నారు. ఈ సంస్థ జాతీయ మరియు అంతర్జాతీయ ఖ్యాతి పొందిన వ్యక్తులను సందర్శించడానికి ఆహ్వానించడానికి సాధన చేస్తోంది. వ్యవస్థాపకత మరియు స్టార్టప్‌ల వైపు విద్యార్థులను మరియు అధ్యాపకులను ప్రేరేపించడానికి సంస్థకు. చాలా మంది అధ్యాపకులు మరియు విద్యార్థుల సమూహాలు "మేక్-ఇన్-ఇండియా" ఇండిజనైజేషన్" కార్యక్రమాలపై పని చేయడానికి ప్రోత్సహించబడుతున్నాయి,

ఉన్నతమైన నైతిక విలువలతో సామాజిక బాధ్యత కలిగి, ప్రపంచ వ్యాప్తంగా సమర్థవంతమైన నిపుణులను తయారు చేసేందుకు, ఉన్నత నాణ్యత గల సాంకేతిక విద్యను అందించడం ద్వారా అకడమిక్ ఎక్సలెన్స్ అధునాతన పరిశోధన

తరువాయి 7 లో





















6వ పేజీ తరువాయి

కేంద్రంగా అభివృద్ధి చేయడం, మన విద్యార్థులు ఇంజినీరింగ్ లో రాణించేలా తీర్చి దిద్దేందుకు ప్రపంచ ప్రమాణాలు, నైపుణ్యాలు అందించడం, అధ్యాపకులకు విద్యా పరంగా మద్దతు ఇవ్వడానికి బలోపేతం చేయడానికి అధునాతన పరిశోధన నుంచి ఆవిష్కరణకర్తలుగా తయారు చేసేవిధంగా కృషిచేయడం జరుగుతుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్‌లో, సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ సిస్టమ్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, జియో ఇంజినీరింగ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ అప్లికేషన్, ఇనిస్ట్రిమెంట్ టెక్నాలజీ, మెరైన్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్ మెటలాజికల్ ఇంజినీరింగ్, ఇంజినీరింగ్ కెమిస్ట్రీ, ఇంజినీరింగ్ మేథమెటిక్స్, ఇంజినీరింగ్ ఫిజిక్స్, హుమానిటీస్ అండ్ సోషల్ సైన్స్, ఆర్కిటెక్చర్ విభాగాలు కలిగి ఉన్నాయి. ఈ విభాగాల్లో 7000 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల్లో పలు మార్లు ఎన్ఐఆర్ఎఫ్ ఇంజినీరింగ్ ర్యాంకు సాధించి, ప్రాముఖ్యత కలిగి ఉందని ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కళాశాలకు 4 హాస్టళ్లు, ఉన్నాయని ఇప్పటికే 1500 మందికి వసతి సౌకర్యం కల్పించారు. అదనంగా మరో 1500 మంది విద్యార్థులకు, 1300 మంది విద్యార్థినులకు వసతి సౌకర్యం కల్పించేందుకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రణాళిక ఏర్పాటు చేసి అదనంగా విద్యార్థులకు వసతి కల్పించేందుకు భవనాలు రూపు దిద్దుకుంటున్నాయి. త్వరలో ఈ భవనాళను ప్రారంబించనున్నారు.

అకాడమిక్ పరంగా విద్యార్థులకు పాఠ్యాంశ బోధనకు రిటైర్డ్ ప్రొఫెసర్లు, ఇండస్ట్రియల్‌లో బోధనానుభవం గల వారిని, గెస్ట్ ఫ్యాకల్టీ, పరిశోధకులతో నిర్వహిస్తు న్నామన్నారు. పరి శోధకులు తప్పని సరిగా వారంలో రెండు తరగతులు తీసుకో వాలసి ఉంది. ఈ స్కాలర్స్ యు.జి.సి గైడ్‌లైన్స్ ప్రకారం రెండు సెమిస్టర్లలో తప్పని సరిగా పాఠ్యాంశ బోధన చేయాలి. కరోనా సమయంలో కూడా అకడమిక్ దెబ్బతినకుండా విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించి, సకాలంలో పరీక్షలు నిర్వహించామ న్నారు. ఈ విధానం వలన విద్యార్థులకు సకాలంలో బీటెక్, ఎంటెక్ సర్టిఫికెట్లు అందించగలిగామన్నారు. అలాగే పరీక్షలు ముగిసిన వారంలోపే ఫలితాలు అందించి, దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచామ న్నారు. విద్యార్థులకు అకడమిక్ పరంగా ఇబ్బంది లేకుండా వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సూచనలతో నిర్వహించామన్నారు. విద్యార్థులు తరగతు ల్లోనూ హాస్టల్‌లోనూ ర్యాగింగ్ నిరోధానికి కమిటీలు వేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఈ విధానం వలన ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉన్నారన్నారు.

# ఏయూలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అధ్యయన కేంద్రం ఏర్పాటు

ఏయూ న్యూస్, అక్టోబర్ : భారత మాజీఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రాన్ని ఆంధ్రాయూనివర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఏయు విసి ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రకటించారు. అక్టోబర్ 13న సెనేట్ హాల్లో జరిగిన ఎగ్జిక్యూటవ్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. ఈసందర్భంగా అక్టోబర్ 15న ఏయూలోని వీసీ ఛాంబర్‌లో దళిత సంఘాల ఆచార్యులు, స్కాలర్స్, స్టూడెంట్స్ వీసీకి శాలువా కప్పి సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1973లో ఆంధ్రాయూనివర్సిటీ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రావమ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు. అలాగే హిందీ విభాగం భవనానికి ఏయూలో శంకుస్థాపన కూడా జగ్జీవన్రామ్గారే చేశారని గుర్తుచేశారు. భారతఉపప్రధాని గాను అలాగే కేంద్రమంత్రి గాను దాదాపు 50 సంవత్సరాల పాటు దేశానికి ఎనలేని సేవలు అందించారన్నారు. రక్షణవ్యవసాయ, కార్మిక, రైల్వే మంత్రి గా ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చారని కొనియాడారు. నెహ్రూ అధ్యక్షతన మొదటి క్యాబినెట్లో కూడా అతి చిన్న వయస్కుడిగా పేరుప్రఖ్యాతులు సాధించారన్నారు. అందుకే ఈయనను బేబీ మినిస్టర్ అని కూడా అంటారని తెలిపారు. దేశానికి ఇంతటి సేవలు అందించిన మహనీయుని విగ్రహాన్ని 2009 లోనే రిజిస్ట్రార్‌గా ఉన్న సమయంలో ఏయూలో ప్రతిష్టించారని గుర్తు చేశారు. .

బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవ నుమరింతగా అధ్యయనం, పరిశోధనలు జరగవలసిన ఆవశ్యకతఉందని గుర్తించి ఈఅధ్యయన కేంద్రాన్ని పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీజాగ్రఫీ విభాగం సీని యర్ ఆచార్యులు టి. వెంకటకృష్ణ, ఇంజ నీరింగ్ కళాశాల చీఫ్ వార్డెన్ ఆచార్యవై. అబ్బులు, ఏయూఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శిఆచార్య ఎం.మధుసూదన్, ఎమ్మార్పీ ఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం, నాగరాజు, గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ చదువుల ఆశాకిరణ్, డాక్టర్ మట్లూరి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# నాక్‌కు ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలి

## ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** నాక్‌కు ప్రతీ విభాగం నుంచి సమగ్ర సమాచారాన్ని సత్వరం అందించాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. బుధవారం ఏయూ పాలక మండలి సమావేవ మందిరంలో ఏయూ నాక్ విశ్వవిద్యాలయాల స్థాయి, కళాశాల స్థాయి సభ్యులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు సమాచారం అందించని విభాగాలను గుర్తించి సమాచార సేకరణ వేగవంతం చేయాలని ప్రిన్సిపాల్స్‌కు సూచించారు. నిర్ణీత గడువులోగా ఖచ్చితమైన,ప్రామాణికమై సమాచారాన్ని నాక్ బృందానికి అందించి, సహకరించాలని సూచించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలకు నాక్ గుర్తింపు ఎంతో ప్రధానమన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని విభాగాధిపతులు, విభాగ ఆచార్యులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్‌లు, నాక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాస్తవిక సమాజ సమస్యల

# పరిష్కార వేదికగా హ్యాకథాన్ నిర్వహణ

**82 లక్షల రూపాయల బహుమతులు-పోస్టర్ ఆవిష్కరించిన రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఏయూకు చెందిన ఎడ్యుమూన్ అమెరికాకు చెందిన ల్యూమోస్ ల్యాబ్స్ సంయుక్తంగా నిర్వహణ**



**ఏయూ న్యూస్, అక్టోబర్:** ఆంధ్రవిశ్వ విద్యాలయం ఇంక్యుబేషన్ సెంటర్‌లో ఏయూ విద్యార్థులచే నిర్వహించబడుతున్న ఎడ్యుమూన్ సంస్థ విద్యార్థులకు అధునాతన సాంకేతిక రంగాలలో ప్రోత్సహించే విధంగా పనిచేస్తోంది. అమెరికాకు చెందిన ల్యూమెస్ ల్యాబ్‌తో సంయుక్తంగా వాస్తవిక సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా హ్యాకథాన్‌ను నిర్వహిస్తోంది. దాదాపు రూ 82 లక్షలు బహుమతు లుగా అందించే ఆ మెగా ఈవెంట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తన కార్యాలయంలో ఈ రోజు ఆవిష్కరించారు. వెబ్ 3 డెవలపింగ్ రంగంలో యువత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే వేదికగా ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా డెవలపర్స్ పోటీ పడే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి యువత ముందుకు రావాలని సూచించారు. వెబ్ 3 హ్యాకథాన్ 2022 లో పాల్గొనే వారు ఈ శ్రీ నెల 15వ తేదీలోగా ది ఎడ్యుమూన్‌ను ఇన్‌స్ట్రాగ్రామ్‌లో సందర్శించాలని సూచించారు. యువతకు వెబ్ 3 రంగంలో అవకాశాలను కల్పించడానికి వాస్తవిక ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు చూపే దిశగా ఈ మెగా హాకథాన్‌ను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు, ప్లేస్‌మెంట్ అధికారి వి.ఆర్. రెడ్డి, ఎడ్యుమూన్ సహ వ్యవస్థాపకుడు మహీదర్ పొన్నాడ, చీఫ్ ఎంగేజ్‌మెంట్ ఆఫీసర్ పి.శ్రీలక్ష్మి సౌమ్య, చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఐ.బ్రిజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా సూటికల్ కెమిస్ట్రీలో జాతీయ వెబినార్



ఏయూ న్యూస్, అక్టోబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఫార్మాసూటికల్ కెమిస్ట్రీ విభాగంలో స్పెక్ట్రో స్కోపీ, కంప్యూటేషనల్ టూల్స్ పాత్రపై అక్టోబర్ 21, 22 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు సదస్సు కన్వీనర్ ఆచార్య డి.గిరిజా శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఫార్మాసూటికల్ కెమిస్ట్రీకి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈ సదస్సులో ఎన్ఐపిఇఆర్ మొహలీ, ఐఐసీపీ హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్తలు ఎన్వేదా థెప్యూటిక్ ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా ఏయూ ఈసీ మెంబర్ డాక్టర్ కృష్ణమంజరి పవార్, వెబినార్ కన్వీనర్ ఆచార్య డి.గిరిజా శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రవిశ్వవిద్యాలయం సందర్శించిన
# ఎన్ఎన్ఎఫ్ అధికారి అసితోష్ శ్రీవాత్సవ్

ఏయూ న్యూస్, అక్టోబర్ : ఆంధ్ర విశ్వ విద్యాలయం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల నేచర్ సైన్స్ ఫౌండేషన్ నుండి నలుగురు అధికారులు వర్సిటీని సందర్శించారు. ప్రధాన ఆడిటర్ ఐన ఎన్ఎస్ఎఫ్ డైరెక్టర్ అసితోష్ శ్రీవాత్సవ, జూనియర్ డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎనర్జీ ఆడిటర్ డి. దినేష్ కుమార్, ఏయూ ఆడిటర్ ఎం.ఎస్ స్వాతి సందర్శించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ క్యాంపస్ ప్రమాణాలు, నాణ్యమైన అభివృద్ధి పనులు పరిశీలించి వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని అభినందించారు. వర్సిటి చేస్తున్నా అభివృద్ధిని ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, ఐక్యూఏసీ ఆడిట్ అధికారులను అభినందించారు.



## సాయుధ దళాల ఫైర్ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ
# ఇంజనీరింగ్ ప్రీ రిలీజ్ కోర్సు ప్రారంభం



ఏయూ న్యూస్, అక్టోబర్ : భారత సాయుధ దళాలలో పాల్గొనే వారి కోసం ప్రీ రిలీజ్ కోర్సు(డిప్లొమా ఇన్ ఫైర్ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఇంజనీరింగ్) సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ లో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏయూ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సభ్యురాలు గిరిజా అగస్టిన్ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్‌ను సందర్శించారు. అనంతరం పి.ఆర్.సి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ ఏయూ సాయుధ దళాల సిబ్బందికి అకడమిక్ అభివృద్ధికోసం మంచి కార్యక్రమం నిర్వహించడం పట్ల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని అభినందించారు. సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ ఏయూ ద్వారా అనేక పరిశోధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ తెలిపారు. ఏయూలో సాయుధ దళాల, యూనిఫారమ్ సిబ్బందిని స్వాగతించామని, క్యాంపస్ డిఫెన్స్ జేఈ ఆర్‌పి అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఉజ్వల్ కుమార్ ఘటక్ వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డికి నూతన కోర్సు ఏర్పాటుపై కృతజ్ఞతలు తెలిపారు.



ఆంధ్రా యూనివర్సిటీ సమాచారం కోసం చదవండి
ఏయూ లుక్స్

డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి
పోలీసుల విన్నపం

1. ఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి.
2. నడవడానికి 2 సంవత్సరాలు.
3. స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు,
4. ఓటు హక్కు కై 18 సంవత్సరాలు,
5. ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు,
6. పెళ్లికోసం 25నుండి 30 సంవత్సరాలు... ఇలా ఎన్నో సందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము.

కానీ....
- ఓవర్ టేక్ చేసే సమయంలో, వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము.
- తర్వాత తప్పిపోయి ఏమన్నా ఆక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి.
- కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి.
- ముందు వెళ్ళేవాడు వెళ్లనీ... వెనకాల హాయిగా వెళ్లిపో....
- దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ... హెల్మెట్ వాడుతూ... వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి, మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి.
- మీ కోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి... వీలైతే తోటి వారికి ఈ మెసేజ్ ఫార్వర్డ్ చేయండి...

జాగ్రత్తగా వెళ్ళండి...
హ్యాపీ జర్నీ

From,
A.P. POLICE Dept

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422